సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ .బి .ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మే 29, 2023

# కోహినూర్ సహకరి బ్యాంక్ లిమిటెడ్, ఇచల్‌కరంజి, మహారాష్ట్ర పై భారతీయ రిజర్వు బ్యాంకు ద్రవ్య జరిమానా విధింపు

భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) మే 23, 2023 నాటి తమ ఉత్తర్వు ద్వారా “'ప్రాథమిక (అర్బన్) సహకార బ్యాంకుల ద్వారా పెట్టుబడులు' అనే విషయంపై ఆర్బిఐ (RBI) జారీ చేసిన ఆదేశాలను పాటించనందులకు, కోహినూర్ సహకరి బ్యాంక్ లిమిటెడ్, ఇచల్‌కరంజి (బ్యాంకు) పై ₹1.00 లక్ష (ఒక లక్ష రూపాయలు మాత్రమే) జరిమానా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (బిఆర్ యాక్ట్) లోని సెక్షన్ 46(4) (i) మరియు సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 47A (1)(c) లోని అధికారాలను వినియోగించుకొని ఆర్బిఐ (RBI) ద్వారా ఈ జరిమానా విధించబడింది.

ఈ చర్య నియంత్రణ అనుపాలన లోని లోపాలపై ఆధారపడి తీసుకున్నదే గాని, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే వొక అభిప్రాయంగా మాత్రం అన్వయించుకోరాదు.

## నేపథ్యం

మార్చి 31, 2022 నాటికి బ్యాంక్ ఆర్థిక స్థితికి సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు జరిపిన చట్టబద్ధమైన తనిఖీ మరియు రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ మరియు దానికి సంబంధించిన అన్ని ఉత్తర ప్రత్యుత్తరము(కరస్పాండెన్స్)ల పరిశీలనలో, మిగతావాటితోపాటు, బ్యాంక్ i) ప్రుడెన్షియల్ ఇంటర్-బ్యాంక్ గ్రాస్ ఎక్స్‌పోజర్ పరిమితి మరియు (ii) ఇంటర్-బ్యాంక్ కౌంటర్ పార్టీ పరిమితి” ని పాటించడంలో విఫలమైందని వెల్లడయ్యింది. దానికి కొనసాగింపుగా, పైన ఉటంకించిన ఆర్బిఐ (RBI) ఆదేశాలను ఉల్లంఘించినందులకు జరిమానా ఎందుకు విధించకూడదో కారణం చూపాలని కోరుతూ బ్యాంక్ కు వొక షోకాజ్ నోటీసు జారీ చేయబడింది.

నోటీసుకు బ్యాంక్ ఇచ్చిన ప్రత్యుత్తరము ను పరిగణనలోకి తీసుకున్న తదుపరి, ఆర్బిఐ(RBI) ఆదేశాల అమలు జరుగలేదని పైన పేర్కొన్న అభియోగం వాస్తవమని

మరియు ఆదేశాల ఉల్లంఘనం జరిగినంత మేరకు ద్రవ్య జరిమానా విధించదగినదేనని, భారతీయ రిజర్వు బ్యాంకు వొక నిర్ధారణకు వచ్చింది.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2023-2024/298**